


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

శుక్రవారం 19-06-2026 | పేజీలు :08


## ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను పగడ్బందీగా నిర్వహించాలి

నూతనకల్, జూన్ 18 (విజన్ ఆంధ్ర)



తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25వ తేదీ నుండి జూలై 24 వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్హరి సింగ్అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బిఎల్ఓ లకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొని స్పెషల్ ఎంటెన్సీ రీజన్ గురించి వివరించి మాట్లాడారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ శ్రీనివాసరావు అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులతో సంబంధిత బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక సమగ్ర సవరణ 2026 పై అవగాహన సదస్సు నిర్వహించారు. బిఎల్ఓ లు సమగ్ర సవరణ కు వచ్చినప్పుడు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ సూపర్వైజర్లు, బిఎల్ఓ లు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా పారదర్శకంగా రూపొందించాలి

మునగాల, జూన్18 (విజన్ ఆంధ్ర)



ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన అర్హుల జాబితాను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్దార్థ అన్నారు. గురువారం మునగాల మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాలలో నిజమైన లబ్ధిదారులుఎంపిక కావడంఅత్యంత ముఖ్యమని తెలిపారు. ఇందుకోసం గ్రామ స్థాయిలో నిర్వహించే సర్వేలు నిష్పక్షపాతంగా జరగాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అర్హుల గుర్తింపు ప్రక్రియలో పారదర్శకత కోసం గెజిటెడ్ అధికారులను నియమించినట్లు వెల్లడించారు. ఈ అధికారులు గ్రామాలలో ప్రత్యక్షంగా సర్వే నిర్వహించి, గుడిసెల వివరాలు సేకరించి, అర్హుల వివరాలను యాప్ లో ఖచ్చితంగా నమోదు చేస్తారని చెప్పారు. ఎవరైనా అర్హులు మిగిలిపోకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కూడా సర్వే సమయంలో సహకరించి, తమ వివరాలను నిజాయితీగా అందించాలని కోరారు. ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రమేష్ దీన్ దయాళ్, ఎంపిఓ నరేష్, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగరత్నమ్మ, హౌసింగ్ ఏఈ మూర్తి, పలువురు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు, వరదల పట్ల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జూన్ 18:(విజన్ ఆంధ్ర)

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. విపత్తు నిర్వహణ, సహాయక చర్యలపై అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి శాఖ తమ బాధ్యతలను గుర్తించి, ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం పటిష్టమైన కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా గత అనుభవాలు, జరిగిన నష్టాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ముందస్తు ప్రణాళికతో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాల పట్ల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించలని, అదే విధంగా మండల స్థాయిలో రెవెన్యూ విభాగం తరపున తహశీల్దార్లు, డీపీఓలు, ఇతర అధికారులు బాధ్యత వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే కాలనీలను, ఎక్కువ ఇళ్లు దెబ్బతినే అవకాశం ఉన్న ఏరియాలను ముందుగానే ఐడెంటిఫై చేయాలని సూచించారు. వరద బాధితులను తరలించేందుకు వీలుగా ప్రతి గ్రామంలోనూ ఎత్తైన ప్రాంతంలో ఉన్న కమ్యూనిటీ హాళ్లు, రీహ్యాబిలిటేషన్ సెంటర్లు, రైతు వేదికలను గుర్తించాలని, అక్కడికి వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం, ప్రాథమిక వసతులు, నీరు, విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలవకుండా డీవాటరింగ్ పంపులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, సహాయక చర్యల కోసం పోలీసు శాఖ సమన్వయం తీసుకోవాలని, విపత్తుల సమయంలో అగ్నిమాపక శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని వారితో పాటు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయక



చర్యలకు సిద్ధంగా ఉంటాయని వివరించారు. రెస్క్యూ ఆపరేషన్లకు అవసరమైన రోప్స్, కట్టర్స్, లైఫ్ జాకెట్లు వంటి సామగ్రిని అందుబాటులో ఉంచాలని, అవసరమైతే తక్షణమే ప్రొక్యూర్మెంట్ చేసుకోవాలని ఫైర్ డిపార్ట్ మెంట్ను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాలు వరుసగా కురిసినప్పుడు పాత, శిథిలావస్థకు చేరిన ఇళ్లు, గోడలు కూలిపోయే ప్రమాదం ఉందని, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు అలాంటి భవనాలను గుర్తించి, అత్యవసర సమయాల్లో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. చెరువులకు గండ్లు పడే అవకాశం ఉన్నందున వాటి కిందున్న ముంపు గ్రామాలను ముందే గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయాల్లో అధికారులందరూ ఒకరికొకరు అందుబాటులో ఉండేలా కమ్యూనికేషన్ బుక్లెట్ రూపొందించాలని తెలిపారు. విపత్తు నిర్వహణలో భాగంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాల్లో ముందస్తుగా మాక్ ఎక్సర్సైజ్ కండక్ట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈఓ శిరీష, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మలక్ పేట్ యశోదలో అరుదైన శస్త్రచికిత్స

### పేగు చీలిక,సెప్సిస్తో ప్రాణాపాయంలో ఉన్న రోగికి విజయంతంగా శస్త్రచికిత్స చేసిన వైద్యులు

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,( విజన్ ఆంధ్ర)

పేగు చీలిక, సెప్సిన్ తో ప్రాణాపాయంలో నల్గొండ జిల్లా రోగికి మలక్పేట యశోద ఆసుపత్రి వైద్యులు అత్యవసర శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. సర్జరీ కల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, క్రిటికల్ కేర్ బృందాల సమన్వయంతో రోగి కోలుకొని డిశ్చార్జ్ అయ్యారు. తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్, బహుళ అవయవ సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 55 ఏళ్ల రోగికి మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన వుయ్యాల నర్సింహ కడుపు దిగువ భాగంలో తీవ్ర నొప్పి, వణుకుతో కూడిన జ్వరం, ఆకలి లేకపోవడం, మల విసర్జన కాకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. మరో ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ అప్పెండిక్స్ శస్త్రచికిత్స తర్వాత పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మలక్పేట్ యశోదా ఆసుపత్రికి తరలించారు. పరీక్షల అనంతరం రోగికి సెప్సిస్ విత్




ఎంఓడిఎస్, సీకల్ పర్ఫొరేషన్, అప్పెండిక్యులర్ అబ్సెస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే అత్యవసర శస్త్రచికిత్సచేయాలని నిర్ణయించారు. డా. వెంకటేష్ శ్రీపతి ఆధ్వర్యంలో రోగికి ఎమర్జెన్సీ ఎక్స్ప్లోరేటరీ లాపరోటమీ, రైట్ హేమికోలెక్టమీ, ఐలియోట్రాన్స్వర్స్ సైడ్-టు-సైడ్ అనాస్టమోసిస్ శస్త్రచికిత్స ఏప్రిల్ 5న జనరల్ అనస్థీషియా కింద నిర్వహించారు. శస్త్రచికిత్సలో సీకమ్ భాగంలో పేగు చీలిక, 150 మిల్లీలీటర్ల ఇన్ఫెక్షన్ ద్రవం, సీకమ్, అసెండింగ్ కోలన్, ట్రాన్స్వర్స్ కోలన్ ప్రాంతాల్లో బహుళ గాయాలు ఉన్నట్లు గుర్తించారు. శస్త్రచికిత్స అనంతరం రోగికి ఐసీయూలో ,(మిగతావార్త 2వ పేజీలో )

## నిర్లక్ష్య ధోరణిలో బోటు ప్రయాణం

### అనుమతులు లేవు.. జాగ్రత్తలు పాటించరు..



పాలకవీడు ,జూన్ 18 (విజన్ ఆంధ్ర):

పాలక వీడు మండలం మహంకాళి గూడెం వద్ద ఉన్న కృష్ణానదిలో ఇష్టానుసారంగా ఇంజిన్ బోటు నడుపుతూ ప్రయాణికుల తరలింపును ఎటువంటి భద్రతలు పాటించకుండా నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు. ప్రతీ శుక్రవారం, ఆదివారం దర్గాకు వచ్చే భక్తులు సరదాగా కాసేపు కృష్ణా నదిలో బోటు ప్రయాణం చేయాలని ఉంటది, ఆ సరదే అనుకోనీ సంఘటనలు జరిగితే తీరని దుఃఖం మిగిల్చే ప్రమాదం ఉంది. నిర్వాహకులు డబ్బుల సంపాదనపైనే ఉంది కానీ ,(మిగతావార్త 2వ పేజీలో )

## ఆదర్శ పాఠశాలలో టీచర్ల కొరత

**నార్కట్ పల్లి, జూన్ 18(విజన్ ఆంధ్ర ):**



మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్స్ పోస్టుల స్థానంలో కనీసం డిప్యుటేషన్ తోనైనా నియమించాలని జిల్లా విద్యా శాఖాధికారి సూసిందర్ రావు కు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని విద్యా శాఖ కార్యలయంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బోడ రావణ్ మహారాజ్ తో కలిసి నాగరాజు వినతి పత్రాన్ని సమర్పిస్తూ గత సంవత్సర కాలంగా తెలుగు,బయో సైన్స్ భీదించే వారు లేకపోవడం తో విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ జెడ్పి ఎచ్ ఎస్ లో స్కూల్ అసిస్టెంట్ ( తెలుగు ),స్కూల్ అసిస్టెంట్ (బయోసైన్స్ ) పోస్ట్ లు దాదాపు సంవత్సరకాలంగా, స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ ) పోస్ట్ మూడు నెలలుగా ఖాళీగా ఉండడంతో గత విద్యా సంవత్సరం పై సూచనలు పేర్కొన్న జిల్లా కలెక్టర్ ఆమోదంచే విడుదల చేయబడిన ఉత్తర్యులలో ఎన్ . శ్రీదేవి స్కూల్ అసిస్టెంట్ (తెలుగు )అమ్మనబోల్ నుండి, పి రాఘవేంద్ర ,స్కూల్ అసిస్టెంట్(బయోసైన్స్ ), పలివెల గ్రామాల నుండి నార్కట్ పల్లి లో పనిచేయుటకు తాత్కాలిక సర్దుబాటు చేసిన,ఆ పాఠశాలలకు చెందిన ప్రాధానోపాధ్యాయులు జారీ చేసిన ఉత్తర్వులను బేకతారు చేస్తూ ఆ టీచర్స్ ను వారి పాఠశాలల నుండి విడుదల చేయలేదు.తాత్కాలిక సర్దుబాటు చేయబడిన టీచర్స్ డెప్యూటేన్ పై విధులు నిర్వహించుటకు ఆ పాఠశాలలో విధుల్లో చేరకపోవడం వలన గత సంవత్సరం అంతా ఒక తెలుగు టీచర్ ఒక బయో సైన్స్ టీచర్ లేకుండానే పాఠశాలలో విద్యాబోధన కొనసాగింది ఉపాధ్యాయుల కొరతవలన విద్యార్థులకు తెలుగు ఁడ బయోసైన్స్సబ్జెక్టులలో సంపూర్ణ న్యాయంజరగలేదు .జడ్పీహెచ్ఎస్ నార్కట్ పల్లి లో ప్రస్తుతం ఈ జిల్లాలో అత్యంత ఆదర్శవంతంగా నిర్వహించబడుతున్న ప్రభుత్వ పాఠశాల ఈ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు మరియు టీచర్స్ పూర్తి అంకితభావంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు ఈ పాఠశాల మరింతగా అభివృద్ధి చెందడానికి విద్యార్థులకు నాణ్యమైన చదువు విషయంలో సంపూర్ణ న్యాయం చేకూర్చుడానికి ఈ విద్యా సంవత్సరం (2026-2027) ప్రారంభానికి ముందే ఒక స్కూల్ అసిస్టెంట్ (తెలుగు ), ఒక స్కూల్ అసిస్టెంట్ (బయోసైన్స్ ) ను సర్ప్లస్ టీచర్స్ ఉన్న పాఠశాలల నుండి నార్కట్ పల్లి కి డెప్యూటేన్ పై పంపించగలరని డి ఈ ఓ ను విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు ఈ విద్యా సంవత్సరం కు టీచర్లు రాని పక్షంలో భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో డిఈ ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు.

## భవిత కేంద్రం పనులు వేగవంతం చేయాలి

**గుండాల, జూన్ 18 (విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కమ్యూనిటీ మొబలైజింగ్ అధికారి (సీఎంఓ) పెసరు లింగారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గుండాల ప్రాథమిక పాఠశాలను సందర్శించి నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఏఈ, మండల విద్యాధికారి, సంబంధిత కాంట్రాక్టర్‌తో చరవాణి ద్వారా మాట్లాడి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యమైన, పోషకాహార భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. సుచరిత, ఉషా కిరణ్, ఐఈఆర్‌పీ కుందారపు సత్యం పాల్గొన్నారు.

## పాఠశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు

**మునుగోడు, జూన్ 18 (విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరంతర పర్యవేక్షణ కోసం విద్యార్థుల సౌకర్యార్థం 2001-2002 పూర్వ విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మకంగా 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గురువారం రోజున ప్రారంభించారు,హెడ్మాస్టర్ బాల ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ విజయభాస్కర్,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, ఎంఈవో మల్లేశం, ఏఎస్సై హబివుద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి లతో కలిసి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఒక్కసీసీ కెమెరా 100మంది పోలీసుల సెక్యూరిటీ అన్నారు, చదువుకున్న పాఠశాలలో పాఠశాల అభివృద్ధికై మేమున్నామంటూ పూర్వ విద్యార్థులు ముందుకు రావడం, పాఠశాల సౌకర్యార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినదనీయం అన్నారు, ఈ పూర్వ విద్యార్థులు పాఠశాలకు అభివృద్ధికి పునాదిగా అయ్యి పలువురు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు,పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మన ఊరు మనబడి మనం చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత అభివృద్ధి చేయాలన్న సంకల్పంతోనే మేము ముందడుగు వేశామన్నారు, పాఠశాల అభివృద్ధికి మేము మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు,ఈ సందర్భంగా 2001 - 02 సంవత్సర పూర్వ విద్యార్థులను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు, ఈ కార్యక్రమంలో. ఉపాధ్యాయులు కునూరొడ్డి సత్తిరెడ్డి, రత్నయ్య, అన్నపురెడ్డి,మహిళ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,బొల్లు సైదులు,భవిత పాఠశాల చైర్మన్ పందుల ఎల్లమ్మ,గాలి సైదులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పోలీస్ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

**నడిగూడెం, జూన్ 18 (విజన్ ఆంధ్ర):**



సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వెళ్తుండగా నడిగూడెం నేతల అరెస్ట్ మండలవ్యాప్తంగా నిరసనలు,రాష్ట్రంలో విద్యార్థుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన (బీఆర్ఎస్) ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ అప్రజాస్వామిక అరెస్టులను బీఆర్ఎస్ మండల విద్యార్థి విభాగ నాయకుడు మేకల వీరబాబు తీవ్రస్థాయిలో ఖండించారు.ఈ సందర్భంగా మేకల వీరబాబు విలేకరులతో మాట్లాడుతూ, విద్యార్థుల చదువులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం, వారి హక్కుల కోసం పోరాడుతుంటే అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం దుర్మార్గమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పేద విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు రాక, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు అందక కళాశాలల్లో సర్టిఫికెట్లు తీసుకోలేక, పైచదువులకు దూరం అవుతున్నారు. మేనేజ్‌మెంట్లు ఒత్తిడి చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది?" అని ఆయన ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ నాయకులకు అరెస్టులు, జైళ్లు కొత్తేమీ కాదని, గతంలోనూ ఎన్నో ఉద్యమాలను చూశామని గుర్తుచేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి వెంటనే నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలతో స్తంభింపజేస్తామని హెచ్చరించారు.ముందస్తు అరెస్టులకు గురైన వారిలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శీను, నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే జలీల్, ఎండి రఫీ, నాయకులు శ్రీరాముల శేషు, బడుగుల వెంకటేష్ ఉన్నారు.

## మలక్‌పేట్ యశోదలో అరుదైన శస్త్రచికిత్స

మల్టీడిసిప్లినరీ క్రిటికల్ కేర్ బృందం పర్యవేక్షణలో చికిత్స అందించారు. హిస్టోపథాలజీ పరీక్షల్లో తీవ్రమైన ట్రాన్స్ మ్యూరల్ నెక్రోసిస్, పర్ఫొరేషన్ పెరిటోనిటిస్, అమిబిక్ కొలైటిస్ లక్షణాలు ఉన్నట్లు తేలింది.క్యాన్సర్ లక్షణాలు లేవని వైద్యులు తెలిపారు.శస్త్రచికిత్స తర్వాత రోగికి ఇంటెన్సివ్ క్రిటికల్ కేర్, ఐవి ద్రవాలు,బ్రాడ్-స్పెక్ట్రమ్ యాం టీబయాటిక్స్, డయాబెటిస్, రక్తపోటు నియంత్రణ, పోషకాహార చికిత్స అందించారు.దీంతో రోగి క్రమంగా కోలుకొని స్థిర స్థితికి చేరుకున్నారు. పేగుల పనితీరు సాధారణ స్థితికి వచ్చింది.పోస్ట్ ఆపరేటివ్ సమస్యలు తలెత్తలేదు.ఫాలోఅప్ సూచనలతో రోగిని డిశ్చార్జ్ చేశారు.సెప్సిస్‌తో కూడిన సీకల్ పర్ఫొరేషన్ ప్రాణాపాయ అత్యవసర పరిస్థితి అని,చికిత్స ఆలస్యమైతే బహుళ అవయవ వైఫల్యానికి దారి తీస్తుందని డా. వెంకటేష్ శ్రీపతి తెలిపారు. తక్షణ శస్త్రచికిత్స,దూకుడైన పోస్ట్ ఆపరేటివ్ చికిత్స వల్లే రోగిని కాపాడగలిగామన్నారు. ఈ కేసులో సర్జికల్గ్యాస్ట్రోఎంటరాలజీ,క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్,నెఫ్రాలజీ విభాగాల సమన్వయం కీలక పాత్ర పోషించిందని ఆసుపత్రి వైద్యులు చెప్పారు.అత్యాధునిక అత్యవసర జీర్ణాశయ శస్త్రచికిత్స సదుపాయాల ప్రాముఖ్యతను ఈ కేసు చాటిచెప్పిందన్నారు.మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ తెలంగాణలో అత్యాధునిక గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సలు,ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్‌లో యశోదా ఆసుపత్రి అగ్రగామిగా ఉందని తెలిపారు.వివరాలకు ఎ.వాసుకిరణ్ రెడ్డి 97057 71230,99499 98378 నెంబర్ల కు సంప్రదించాలన్నరు.

## నిర్లక్ష్య ధోరణిలో బోటు ప్రయాణం

బోటు ప్రయాణికులకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదని అంటున్నారు.అధికారులు కూడా ఎటువంటి పర్యవేక్షణలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారింది. నిర్వాహకులు సామర్థ్యానికి మించి ప్రయాణికులను పడవలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ ప్రదేశంలో గతంలో అనేక ప్రమాదాలు సంభవించి యువత ప్రాణాలు కోల్పోవడం అందరికీ తెలిసిందే అయినప్పటికీ కాలం చెల్లిన నైపుణ్యం లేని ఇంజిన్ బోట్లపై ప్రయాణికులు భయం భయంగా ప్రయాణం కొనసాగిస్తున్నారనీ స్థానికులు చెబుతున్నారు.పడవలో ప్రయాణిస్తున్నప్పుడు ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి, మీకు ఈత బాగా వచ్చినా కూడా లైఫ్ జాకెట్ ధరించడం చాలా అవసరం.ఎందుకంటే ప్రమాద సమయంలో ఈత కొట్టడం కష్టమవుతుంది. లైఫ్ జాకెట్ ఉంటే సురక్షితంగా ఉండే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా, లైఫ్ జాకెట్ సరిగ్గా వేసుకున్నామా లేదా అని కూడా తప్పక చెక్ చేసుకోవాలి.

**సరదా చాటున పొంచి ఉన్న ప్రమాదం..**

ప్రభుత్వ అనుమతి లేకపోయినప్పటికి నిబంధనలకు విరుద్ధంగా కొందరి నాయకుల కనుసన్నల్లో అనధికార ప్రయాణానికి పచ్చ జెండా ఊపడంతో నిర్వాహకులకు కాసుల పంట పండుతోందనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదు..**



అధికారులకి ఎన్నిసార్లు పిర్యాదు చేసిన పట్టించుకోట్లేదు ఎలాంటి అనుమ తులు సేఫ్టీ లేకుండా బోట్ నిర్వహిస్తున్నారు ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకొని పుష్కర ఘాట్ కు జానపహాడ్ దర్గా నుండి వచ్చే భక్తులకు భద్రత కలిపించాలి.

**డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎన్. రమేష్ మహంకాలిగూడెం**

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్

**హాలియా, జూన్ 18 ( విజన్ ఆంధ్ర):**



హాలియా పట్టణం,కెఎస్ గార్డెన్,అనుముల మండలం, పుల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన జానపాటి సతీష్ యాదవ్ కుమార్తె నూతన పట్టు వస్త్రాల ంకరణ మహోత్సవ కార్యక్రమంలో నాగార్జునసాగర్ మాజీ శాసన సభ్యులు నోములభగత్ కుమార్ ముఖ్యఅతిథిగాహాజరైచిన్నారిని ఆశీర్వదించారు.

## బీఎల్ఓలకు ప్రత్యేక శిక్షణ

గుండాల, జూన్ 18 (విజన్ ఆంధ్ర):



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బూత్ లెవల్ ఆఫీసర్ల (బీఎల్ఓ)కు గురువారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం నేపథ్యంలో బీఎల్ఓలు చేపట్టాల్సిన విధులు, బాధ్యతలపై అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదుతో పాటు మరణించిన, వలస వెళ్లిన వారి వివరాలను సక్రమంగా తొలగించాలని సూచించారు. ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడంలో బీఎల్ఓలు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఇంటింటా సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాబితా తయారు చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

## ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక

మునుగోడు, జూన్ 18 (విజన్ ఆంధ్ర)



మునుగోడు మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీలకు 25 గ్రామాల ఉప సర్పంచ్లు అందరూ కలసి గురువారం రోజున కొంపల్లి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సమావేశంలో మండల "ఉప సర్పంచ్ల ఫోరం" నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు, ఉప సర్పంచ్ వెదిరె విజేందర్ రెడ్డిని అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో. ఉపాధ్యక్షులుగా దోటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బొందు రవి, సహాయ కార్యదర్శి కంభంపాటి నిర్మల నరసింహ, కోశాధికారి దాసరి పావని రమేష్, ప్రచార కార్యదర్శి పోలగోని అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా చెరుకు సునీత సైదులు, మందుల అంజయ్య,ఉప్పునూతల సుగుణమ్మ,తదితరులు, పాల్గొన్నారు.

## రూ.22 వేల లంచం డిమాండ్ చేసిన జిపిఓ

శాలిగౌరారం, జూన్ 18 (విజన్ ఆంధ్ర):



ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాల్సిన ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేశారనే ఆరోపణలు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలం, చిత్తలూరు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. సాదా బైనామా క్రమబద్ధీకరణ కోసం వచ్చిన ఓ మహిళా రైతు నుంచి గ్రామ జీపీఓ అధికారి రూ.22 వేల లంచం అడిగినట్లు ఆరోపణలు రావడంతో పాటు,దానికి సంబంధించిన వీడియో వెలుగులోకి రావడం స్థానికంగా కలకలం రేపింది. చిత్తలూరు గ్రామానికి చెందిన రైతుకు సంబంధించిన భూమిని సాదా బైనామా ద్వారా క్రమబద్ధీకరణ చేయించుకునేందుకు సంబంధిత గ్రామ జీపీఓ సంప్రదించినట్లు తెలిపింది. అయితే మొదట నిబంధనలను చూపిస్తూ పని కాదని చెప్పిన అధికారి, అనంతరం డబ్బులు చెల్లిస్తేనే పని పూర్తవుతుందని చెప్పినట్లు ఆమె ఆరోపించింది. బాధితురాలి ఆరోపణల ప్రకారం,కార్యాలయంలోని ఇతర రెవెన్యూ అధికారులకు కూడా డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని అధికారి చెప్పినట్లు తెలుస్తోంది. "డబ్బులు ఇస్తేనే ఫైల్ ముందుకు వెళ్తుంది, లేకపోతే పెండింగ్‌లో ఉంటుంది" అని చెప్పినట్లు ఆమె పేర్కొంది. ముందస్తుగా రూ.2 వేల నగదు ఇచ్చిన సమయంలోనే సంభాషణను రహస్యంగా వీడియోలో రికార్డు చేసినట్లు బాధితురాలు తెలిపింది. అనంతరం ఆ వీడియోను మీడియాకు అందించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై స్పందించిన తహసీల్దార్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించినట్లు సమాచారం.

## బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు నిర్బంధం

గరిడేపల్లి, జూన్ 18: విజన్ ఆంధ్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ముట్టడికి బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని గరిడేపల్లి మండల బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు గురువారంముందస్తుగా నిర్బంధించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో విఫలమైందని ఆరోపించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బం దులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే ముందస్తు నిర్బంధాలు చేయడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలతో తమ ఉద్యమాలను అణచివేయలేరని, విద్యార్థు లు, నిరుద్యోగుల హక్కుల కోసం బీఆర్ఎస్వీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెండెం వెంకటరాములు, పెండెం సుందరయ్య, అమర్ గాని వెంకన్న మచ్చ వేణు, పగిళ్ల నాగరాజు, పగిళ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగుల పంపిణీ

నడిగూడెం, జూన్ 18 ( విజన్ ఆంధ్ర):



మండలంలోని రామాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాజా ఉపేందర్‌రావు, ఫౌండేషన్ ప్రతినిధి వెలిగేటి సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను గుర్తించి నోటు పుస్తకాలు, బ్యాగులు అందించిన ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యుల సేవాభావాన్ని అభినందించారు. ముఖ్యంగా ఫౌండేషన్ సభ్యుడు కరుణాకర్‌తో పాటు ఇతర సభ్యులకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌కు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

## రైతుతో కలిసి అరక దున్నిన ఎమ్మెల్యే

తుంగతుర్తి, జూన్ 18 ( విజన్ ఆంధ్ర):



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ములుక శీర ఎరువాక సందర్భంగా నిర్వహించిన వ్యవసాయ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విత్తనాలు వేస్తున్న రైతుతో కలిసి స్వయంగా పొలంలోకి దిగి అరక దున్ని రైతులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే పొలంలోకి దిగి రైతులతో కలిసి వ్యవసాయ పనుల్లో పాల్గొనడం స్థానిక రైతులను ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నియంతృత్వ పోకడలతో పట్టణాభివృద్ధి శూన్యం

నార్కట్ పల్లి, జూన్ 18(విజన్ ఆంధ్ర ):



తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి, సొంత మండలానికి చెందిన కోమటిరెడ్డి వెంకట్రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ల ఇరువురి నియంతృత్వ పోకడలతో నార్కెట్పల్లి పట్టణం దరిద్రంగా తయారయిందని బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు పుల్లెంల వెంకట్ ఆరోపించారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోట్ల రూపాయల నిధులతో నార్కెట్పల్లి పట్టణాన్ని సెంట్రల్ లైటింగ్ డివైడర్ ఇరువైపుల ఆహ్లాదకరమైన రోడ్ల మరమ్మత్తులతో పట్టణ సుందరీకరణకు రూపులు దిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి తోడ్పాటు లేకుండా ఎక్కడ వేసిన గొంగడిలా పట్టణాన్ని నాశనం చేశారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతికి వచ్చిన నాటి నుండి గ్రామాల్లోని చోట మోటా నాయకులు పెత్తనం కోన సాగిస్తూ ప్రజా పాలనమాదిఅంటూ ప్రగడపాలు పలుకుతున్నారె తప్ప అభివృద్ధి వైపు మొగ్గు చూపడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే ఉంది కానీ క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ ఉందని పేర్కొన్నారు. నేడు నకిరేకల్ లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జరిగే బిఆర్ఎస్ ఆత్మీయ సమావేశానికి అత్యధికంగా కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో కొప్పు ప్రవీణ్, తొగరవెల్లి నాగరాజు, పగిళ్ల శివశంకర్ ప్రసాద్, దుబ్బాక అరుణ్ అక్కెనపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో కాంగ్రెస్ నేత బ్రహ్మానందరెడ్డి కుమార్తె

### హెచ్.ఆర్.పి.సి.పి తెలంగాణ మహిళా అధ్యక్షురాలిగా కే.కీర్తి సమీరా రెడ్డి

నాగార్జునసాగర్,జూన్18 (విజన్ ఆంధ్ర);



రాజకీయాల్లో ప్రజా సేవ చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బ్రహ్మానందరెడ్డి అడుగుజాడల్లోనే ఆయన కుమార్తె కే.కీర్తి సమీరా రెడ్డి కూడా సామాజిక సేవా మార్గాన్ని ఎంచుకున్నారు. ప్రస్తుతం ఎల్.ఎల్.బి అభ్యసిస్తున్న ఆమె,చదువుతో పాటు సమాజ శ్రేయస్సు కోసం చురుగ్గా అడుగులు వేస్తున్నారు,మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న అంతర్జాతీయ స్థాయి సంస్థ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ లో తెలంగాణ మహిళా అధ్యక్షురాలిగా కీర్తి సమీరా రెడ్డి కీలక బాధ్యతలను చేపట్టారు, నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, కుమార్తె ఇప్పటికే ఆమె చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకుంటూ సమాజంలో మహిళలు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడేందుకు తండ్రి బ్రహ్మానందరెడ్డి స్ఫూర్తితో ఆమె ముందుకు సాగుతున్నారు. మానవ హక్కుల ఉల్లంఘనకు గురవుతున్న బాధితులకు అండగా నిలబడతానని, చట్టపరమైన సహాయం అందిస్తూ సంస్థ బలోపేతానికి,ప్రజా సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా కీర్తి సమీరా రెడ్డి పేర్కొన్నారు,ఆమెకు లభించిన ఈ గౌరవ ప్రదమైన బాధ్యత పట్ల మహిళలు సామాజిక కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ,ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## రోడ్డుపై ప్రమాదకరంగా ఒరిగిన ఇనుప హోర్డింగ్

మునుగోడు జూన్ 18(విజన్ ఆంధ్ర)



రోడ్డుకు ప్రమాదంగా ఒరిగిన ఇనుప హోర్టిప్ వివరాల్లోకి వెళ్తే మునుగోడు మండల కేంద్రంలోనీ (పదవ వార్డు) గ్రామశివారులోచోల్లేడు గ్రామా నికి వెళ్లే దారిలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల సంక్షేమ పాఠశాల గేటుకు ముందల ఎదురుగా ఉన్న ఇనుప ఓర్డింగ్ రోడ్డుకు ప్రమాదకరంగా ఒరిగి ఉంది ఆ రోడ్డు వెంట ప్రయాణించే వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఒరిగి ఉన్న ఇనుప ఓర్డింగ్ ను సరిచేయాలని కాలనీవాసులు, ప్రయాణికులు తెలిపారు.

## ఎంపీఎల్ పరిశ్రమ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**చిట్యాల, జూన్ 18 (విజన్ ఆంధ్ర);**



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ పరిధిలో ఉన్న ఎంపీఎల్ పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసిల్దారు విజయ్ కుమార్ కు బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పరిశ్రమ నుండి వెలువడుతున్న భారీ కాలుష్యం, నల్లని పొగ,బూడిదతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వాతావరణము పూర్తిగా కలుషితమై చిన్న పిల్లలు,వృద్ధులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని,శ్వాసకోశ వ్యాధులు,చర్మ సమస్యలు ప్రబలుతున్నాయని పేర్కొన్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతుందని హెచ్చరించారు.కలుషితం చేస్తున్న సదరు పరిశ్రమపై వెంటనే పర్యావరణ శాఖ అధికారులతో విచారణ జరిపించి ,కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలని తహసిల్దారును కోరారు. ఒక వేళ అధికారులు స్పందించని పక్షంలో స్థానిక ప్రజల ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు,ధర్నాలు,రాస్తారోకోలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సింగిల్ విండో చైర్మన్ మెండే సైదులు,మాజీ మున్సిపల్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు నిమ్మల గోటి శ్రీనివాస్,ఎస్కె షబానా అజీముద్దీన్,ఆగు అశోక్ యాదవ్, నాయకులు కునూరి శంకర్,ఉప్పలపల్లి నగేష్,జిట్ట కృష్ణ,మద్ది మధు,ఎస్కె జాంగిర్, సిల్వేరు యశ్వంత్,జిట్ట శేఖర్ పాల్గొన్నారు.

## బి.ఎల్.ఓ.లకు ఎస్.ఐ.ఆర్ శిక్షణ తరగతులు

**నడిగూడెం, జూన్ 18 (విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బి.ఎల్.ఓ. లకు ప్రత్యేక ఎస్.ఐ.ఆర్. శిక్షణ తరగతులు నిర్వహించారు. మండల తహశీల్దార్ మంగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత క్రమశిక్షణతో, విజయవంతంగా జరిగింది.శిక్షణ తరగతులను ఉద్దేశించి తహశీల్దార్ మంగ మాట్లాడుతూ..క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటినీ సందర్శించి వివరాలు సేకరించాలి. ఎలాంటి తప్పులకు తావులేకుండా నివేదికలు సిద్ధం చేయాలి. ఓటర్ల జాబితా రూపకల్పనలో, సవరణలలో మరియు ఎన్నికల విధుల్లో బి.ఎల్. ఓల పాత్ర అత్యంత కీలకమైనదని స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికత, సరికొత్త నిబంధనలపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు.విధుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.?ఈ శిక్షణ తరగతుల్లో శిక్షకులు బి.ఎల్.ఓలకు పలు సాంకేతిక అంశాలపై, ఫారాల పరిశీలనపై క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, వివిధ గ్రామాల బి.ఎల్.ఓలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం

**పాలకవీడు, జూన్18 (విజన్ ఆంధ్ర)**



సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం నాడు పాలకీడు మండల కేంద్రంలో నీ గుడుగుంట్లపాలెం రైతు వేదిక నందు మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై బి ఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల తహసీల్దార్ వాజీద్ అలీ, మాస్టర్ ట్రైనర్ శ్రీనయ్య, ఎం ఆర్ ఐ రవీంద్ర బాబు,జీపీవోలు బిఎల్ఓ సూపర్వైజర్లు, బిఎల్ ఓ, లు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం

**నడిగూడెం, జూన్ 18 ( విజన్ ఆంధ్ర ):**



బృందావనపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-1లో "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు యూనిఫాంలను పంపిణీ చేశారు.కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కంభంపాటి సరిత ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, విద్యాభ్యాసంలో తొలి అడుగు ఎంతో కీలకమని పేర్కొన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. పద్మావతి, ఉపాధ్యాయుడు ఎం. సురేష్, అంగన్వాడి టీచర్ కె. వినయ్ కుమారి, చిన్నారుల తల్లులు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారులకు యూనిఫాంల పంపిణీ చేయడంతో పాటు విద్య పట్ల ఆసక్తి పెంపొందించేలా అవగాహన కల్పించారు.

## మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**చిట్యాల జూన్ 18(విజన్ ఆంధ్ర):**




మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం డి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మున్సిపల్ కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గురువారం నాడు దీక్షలు చేపట్టారు. ఈ దీక్షల ప్రారంభం సందర్భం గా సిఐటియు జిల్లా కార్యదర్శి యం డి సలీం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000/రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.పట్టణాలు అన్ని పరిశుభ్రంగా ఉండే మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెండింగ్ బిల్లులు ఇప్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, శ్రీను,తెలంగాణ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, యూనియన్ అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి, నాయకులు జడల నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు జనపాల జ్యోతి, మేడి శోభ,జిట్ట నరేష్,పులిగిళ్ళ పద్మ, మేడి శేఖర్, ధనలక్ష్మి, రుద్రవరం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి..

**నాగార్జునసాగర్ ,జూన్18(విజన్ ఆంధ్ర);**



నల్గొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాల్లో భాగంగా గురువారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పాల్గొని ఈదమాంబా దేవి విగ్రహానికి అభిషేకం చేసి,నవగ్రహ,మోహిని,వాస్తు,క్షేత్రపాలక పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామ దేవతల ప్రతిష్టాపన గ్రామాలకు రక్షణ,శాంతి, సౌభాగ్యాలను తీసుకువస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,సర్పంచ్ ఐతగోని వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరి గౌడ్,మురళి,సతీష్ గౌడ్,మేకల శ్రీకాంత్ మునిరెడ్డి,బ్రహ్మారావు,అంజిరెడ్డి,ఊరెలక్ష్మణ్,శేఖర్,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**చింతపల్లి, జూన్ 18 (విజన్ ఆంధ్ర):**



చింతపల్లి మండలం ఘడియ గౌరారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్రావు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, ఏక రూప దుస్తులు, స్కాలర్షిప్‌లు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలను వినియోగించుకుని విద్యలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.విద్యార్థులు కష్టపడి చదివి ఐఐటీ బాసర వంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందాలని, ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధి సాధించాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశం, సీనియర్ ఉపాధ్యాయులు వాణ కుమారి, భాగ్యలక్ష్మి, కృష్ణారెడ్డి, హేమ, వెంకటేశ్వర్లు, సుమలత, సువర్ణ, కృష్ణయ్య, పద్మ, అన్నపూర్ణ, రుద్రమదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటైజేషన్ క్రమం తప్పకుండా చేయాలి

**చిట్యాల, జూన్ 18(విజన్ ఆంధ్ర):**



చిట్యాల మండలము ఆరెగూడెం గ్రామంలో డిపిఓ శంకర్ నాయక్ పర్యటించడం జరిగింది. గ్రామంలో పలు కాలనీలు తిరిగి పలు సూచనలు చేశారు అలాగే నూతనంగా నిర్మాణం చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయమును పరిశీలించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో వానాకాలం సందర్భంగా కాలనీలలో నీరు నిలవ కుం డా చూడాలని గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు.గ్రామను ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగపల్లి శ్యాంసుందర్,ఎంపీ ఓ కోటేష్ ఉప సర్పంచ్,జుంజి రాజు వార్డు మెంబర్ నందిపాటి శీను తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన ఎంపీడీఓ

**వలిగొండ, జూన్ 18 (విజన్ ఆంధ్ర)**



మండలంలోని లోతుకుంట నర్సాయిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పనితీరును మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి హౌసింగ్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఇండ్ల నిర్మాణాల దశలను బట్టి ప్రభుత్వం బిల్లులు మంజూరు చేసి,నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో చేస్తుందని తెలిపారు.ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని, మేస్త్రీలు కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు ఆయన వెంట హౌసింగ్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది,లబ్ధిదారులు ఉన్నారు.

## గణిత ప్రతిభావంతులకు నగదు బహుమతితో ప్రోత్సాహం

**నార్కట్ పల్లి, జూన్ 18(విజన్ ఆంధ్ర ):**



తాను విద్యా, బుద్దులు నేర్చుకున్న పాఠశాలపై మమకారంతో తార్కికత్వం, ఏకాగ్రత, ఖచ్చితత్వం గల గణిత శాస్త్రంలో ఎక్కువ మార్కులు సంపాదించుకున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతి 6700/- అందజేశారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం లో భాగంగా దాసరి సత్తమ్మ సాయిలు విద్యా, సాహిత్య సేవా సంస్థ" పేరు మీద దాసరి శ్రీరాములు విద్యార్థులకు నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం గణితంలో ప్రతిభను కనపరిచిన విద్యార్థులను అభినందించారు. మన వ్యక్తిగత జీవితాలనే గాక సమాజాన్ని, దేశాన్ని బాగు చేసే సామర్థ్యం చదువుకే గలదని, అందులో క్రమశిక్షణ, పని సౌందర్యం గలది గణితశాస్త్రమని దానిని ఒంట బట్టించుకోవాలని విద్యార్థులను కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు శ్రీ రాములు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తును ఏర్పర్చుకోవాలని మన ప్రభుత్వ పాఠశాలలో పేదరికముతో మగ్గిన దాసరి శ్రీరాములు చదివి తిరిగి ప్రభుత్వ పాఠశాలలలో లెక్కల్లో రాణిస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తు, ఉన్నత స్థాయికి మీరు ఎదగాలని కోరుతూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కెట్పల్లి గణితోపాధ్యాయులు వెంకట రాజు, సరిత, మంగమ్మ మేడంలు, మిగతా ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు పురస్కారం పొందిన విద్యార్థులను, ప్రోత్సహించిన శ్రీరాములు సర్ కి అభినందనలు తెలియజేశారు.

## ప్రజాస్వామ్య హక్కులపై దాడి..

**సూర్యాపేట, జూన్ 18 (విజన్ ఆంధ్ర)**



బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సచివాలయం ముట్టడికి పిలుపు నిచ్చిన బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు ని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకుని గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాడటం నేరం కాదని గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడుని తక్షణమే విడుదల చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు.

## చిన్నారులతో అక్షరాభ్యాసం

**నార్కట్ పల్లి, జూన్ 18(విజన్ ఆంధ్ర ):**



మండల కేంద్రంలోని ఎంపీఎస్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విభాగాన్ని నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జెర్రిపోతుల భరత గౌడ్ ప్రారంభించారు. గురువారం సర్పంచ్ చిన్నారులతో విద్యాభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పలకలను పంపిణీ చేసి, చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సింహా, వార్డు సభ్యులు జిల్లా మహేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**తుంగతుర్తి, జూన్ 18(విజన్ ఆంధ్ర):**



రైతులను నమ్మించి నకిలీ విత్తనాలమ్మితే కేసులు నమోదు చేస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎం ఎన్ ఏ పి ద్వారా రైతులకు కందులు ,పెసరి,జీలుగు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి పండిస్తేనే, మనందరి కడుపు నిండుతుందని , వారిని మోసం చేస్తే మాత్రం క్షమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గ్రామాల్లో రైతులకు నకిలీ విత్తనాలు లేకుండా సంబంధిత ఏవో ,ఏఈలు చొరవ చూసుకోవాలని, లేనియెడల చర్యలు తీసుకుంటామని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని నూతనకల్ మండలంలో ఓ వ్యక్తి 20 బ్యాగులు నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిసి తక్షణమే ఫోన్లో పోలీస్ శాఖను చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు. వాతావరణ పరిస్థితులు సరిగా లేనందున, పంట మార్పిడి విధానం ద్వారా పంటలు పండించుకోవాలని కోరారు. గత సంవత్సరం ఆయా మండలాల్లో ఎన్ని టన్నుల యూరియా కొనుగోలు చేశారో అధికారుల ద్వారా తెలుసుకున్నారు. గ్రామాల్లో చిరుధాన్యాల పంటల పై అధికారుల అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ,పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, పాలెపు చంద్రశేఖరు, నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు యాదవ్ , మాచర్ల అనిల్, పెద్ద బోయిన అజయ్, దాసరి శ్రీను, మహేందర్ గౌడ్, వివిధ మండలాల ఏఈవోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలనుపరిష్కరించాలి

**బీబీనగర్, జూన్ 18 (విజన్ ఆంధ్ర):**



జర్నలిస్ట్ ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత బూర్గుల నాగేందర్ మాదిగ విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్ లోని మీడియా అకాడమీ కార్యాలయంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి జర్నలిస్ట్ లు ఎదురుకుంటున్న సమస్యలను ఆయన దృషి కి తీసుకెళ్లారు. జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు హెల్త్ కార్డులు మంజూరు చేయడం తో పాటు ఇంటి స్థలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులపై బెదిరింపులు దాడులు ఎక్కువయ్యాయని వీటిని అరికట్టేందకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకునేలా కృషి చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే విషయంలో సిద్ధంగా ఉన్నారని త్వరలోనే జర్నలిస్టులకు తీపికబురు అందబోతుందని చెప్పారు. అంతకుముందు అమరులైన జర్నలిస్టు కుటుంబాలకు ప్రభుత్వం నుండి అం దించే ఆర్థిక సహాయాన్ని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్ సతీమణి రమాదేవికి చెక్కును అందజేశారు. చైర్మన్ ను కలిసిన వారిలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్ మాదిగ, కొండగడుగుల ఎల్లయ్య మాదిగ ఉన్నారు.

## టాపర్లకు విద్యా పురస్కారాలు

**పెన్‌పహాడ్, జూన్ 18( విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. సూర్యాపేట 'మన అమ్మ హాస్పిటల్' అధినేత డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ మండల వ్యాప్తంగా ఉన్న 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలతో కలిపి మొత్తం 11 పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ. 2,000, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 1,000 చొప్పున మొత్తం రూ. 50 వేల నగదు పురస్కారంతో పాటు మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా మండల టాపర్లుగా నిలిచిన రెసిడెన్షియల్ విభాగం నుండి సింధు (మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకులం), నాన్ రెసిడెన్షియల్ విభాగం నుండి కొప్పు అఖిల (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెన్‌పహాడ్)లకు ప్రత్యేక నగదు బహుమతులను అందజేసి ఘనంగా సత్కరించారు. మండల విద్యాధికారి నకిరేకంటి రవి అధ్యక్షతన జరిగిన ఈ సభలో డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ.. ప్రతి మనిషికి సమాజంలో గౌరవం ముఖ్యమని, చదువుతో పాటే సంస్కారం, విజ్ఞానం లభిస్తాయని పేర్కొన్నారు. ఈ రెండూ ఉన్నప్పుడే నిజమైన గౌరవం దక్కుతుందని చెబుతూ చదువు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన సమన్వయకర్త సంధ్యాల వినోద్ కుమార్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ధారావత్ వస్త్రం నాయక్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ చికూరి అంజయ్య, రవీంద్రబాబు, దొంగరి సురేష్, శ్రీపాది ఉపేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల పట్టివేత ఒకరి అరెస్ట్..

**నూతనకల్, జూన్18 (విజన్ ఆంధ్ర)**



మండల పరిధిలోని పెదనెమిల ఎక్స్ రోడ్డు వద్ద నమ్మదగిన సమాచారం మేరకు మండల పోలీసులు,వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామానికి చెందిన బోడపట్ల ఏకస్వామి అనే వ్యక్తి తన టీఎస్ 26- 5651 హీరో గ్లామర్ మోటార్ సైకిల్ పై అనుమానస్పదంగా తరలిస్తున్న పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. అతని వద్ద నుండి అరుణోదయ అనే పేరుతో గల లేబుల్ కలిగిన 65 ప్యాకెట్ల పత్తి విత్తనాలు (ఒక్కొక్కటి సుమారు 450 గ్రాములు) గల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు, విత్తనాల విక్రయానికి వినియోగించినట్లు భావిస్తున్న ఒక మొబైల్ ఫోన్ ను,మోటార్ సైకిల్ ను,ఒక టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. స్వాధీనం చేసుకున్న విత్తనాలను తదుపరి పరీక్షల నిమిత్తం సంబంధిత అధికారులకు అప్పగించడంతో పాటు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఈ కేసు వ్యవహారంతో సంబంధం ఉన్న నందిగామకు చెందిన రాంబాబు అనే ఇతర వ్యక్తిని గుర్తించినట్లు వారిపై కూడా చట్టపం మైన చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. ఈ కేసును చేదించిన పోలీస్ సిబ్బందిని సూర్యాపేట ఎస్పీ,డిఎస్పీలు అభినందించినట్లు వారు తెలిపారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**దేవరకొండ, జూన్ 18 (విజన్ ఆంధ్ర):** ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నగరాభివృద్ధి నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రకాష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ గారు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, జూన్ 18 (విజన్ ఆంధ్ర):



దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవంకొండ పట్టణంలోఆయన మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా 20వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వార్డులోని స్థానిక సమస్యలను పరిశీలించి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు.పర్యటనలో భాగంగా వార్డులో ఇళ్లులేని నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అదే విధంగా మురుగు కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను పరిశీలించి వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను శుభ్రపరచి ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఆపరేషన్ చబుత్రా..

సూర్యాపేట, జూన్ 18:(విజన్ ఆంధ్ర):



లాడ్జిలు, హోటల్స్, దాబాలు, ట్రాన్స్పోర్ట్ అడ్డాలు, బస్టాండ్ లు, నిర్మానుష్య ప్రదేశంలో పోలీసు బృందాలు విస్తృత సోదాలు జరిపారు.జిల్లా ఎస్పి నంసింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ చబుత్రా కార్యక్రమం చేపట్టి బుధవారం రాత్రి 11 గంటల నుండి అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో తనిఖీలు నిర్వహించారు.సూర్యాపేట పట్టణ కేంద్రంలో సిఐ వెంకటయ్య అధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలు తనిఖీలు నిర్వహించారు. అనుమానం ఉన్న వ్యక్తుల వెలుముద్రలు తనిఖీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించాం అని సిఐ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ ఉంటాం అన్నారు. రాత్రింబవళ్ళు ప్రజల రక్షణలో పని చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు సందీప్ రెడ్డి, మహేందర్, వెంకన్న, సిబ్బంది ఉన్నారు.

## ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా యువజన కార్యదర్శిగా గండమల్ల వీరాంజనేయులు

గరిడేపల్లి, జూన్ 18 విజన్ ఆంధ్ర



గరిడేపల్లి మండలం వెలిదండ కు చెందిన గండమల్ల వీరాంజనేయులు ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా నియమితు లయ్యారు. ఎస్సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు తీగల అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. ఈసందర్భంగా గండమల్ల వీరాం జనేయులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, ఉపాధి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా పనిచేస్తానని తెలిపారు. యువతకు అండగా నిలుస్తూ సంఘం లక్ష్యాల సాధనకు కృషి చేస్తానన్నారు.

## బీసీ గురుకుల డిగ్రీ కళాశాలల పనివేళలు మార్చాలి

తుంగతుర్తి, జూన్ 18 ( విజన్ ఆంధ్ర )



హైదరాబాద్: బీసీ గురుకుల సొసైటీ పరిధిలోని రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల పనివేళలను మార్చాలని బీసీ గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తన్నీరు గిరిప్రసాద్ కోరారు. గురువారం బీసీ గురుకులాల డిగ్రీ కళాశాలల అధ్యాపకులతో కలిసి సంబంధిత శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గురుకులాల సెక్రటరీ బడుగు సైదులు, డాక్టర్ కేతూరి వెంకటేష్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ గిరిప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు కొనసాగుతున్నాయని తెలిపారు.ఎస్సీ గురుకులాల్లో అమలు చేస్తున్న విధంగా బీసీ గురుకుల డిగ్రీ కళాశాలల పనివేళలను కూడా ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మార్చాలని కోరారు.ప్రస్తుతం అమలులో ఉన్న పనివేళలు పాఠశాల విద్యా విధానానికి అనుగుణంగా ఉండటంతో డిగ్రీ స్థాయి విద్యార్థులు గురుకుల డిగ్రీ కళాశాలల్లో చేరేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అధ్యాపకులు చాలా కాలంగా పనివేళల మార్పును కోరుతున్నారని, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సొసైటీ ఉన్నతాధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజశ్రీ, ట్రెజరర్ రవితేజ, దివ్యవాణి, సుమాంజలి, లావణ్య, మహేష్, సత్యనారాయణ, సునీత గౌరీ, దీప్తి లతో పాటు రాష్ట్రంలోని బీసీగురుకుల డిగ్రీకళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం టి-సాట్ మధ్య ఒప్పందం

నార్కట్ పల్లి, జూన్ 18 (విజన్ ఆంధ్ర ):



మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం, తెలంగాణ స్కిల్ అండ్ అకాడమిక్ ట్రైనింగ్ టి-సాట్ ఆధ్వర్యంలో మరిన్ని ఆన్లైన్ తరగతులతో పాటు కొత్తగా సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎంజియు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం యూనివర్సిటీ లో టీ-సాట్ సీఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి,ఎంజియూ రిజిస్ట్రార్ ల మధ్య ఒప్పంద పత్రాలను పరస్పరం పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎంజియు ఉపకులపతి ప్రొ. ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాటాడుతూ, "ఈ భాగస్వామ్యం ద్వారా మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం అందిస్తున్న విద్యా అవకాశాలు మరింత ఉపయోగకరంగా, విస్తృతంగా మారనున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేకంగా గ్రామీణ, పరిమిత వనరుల ప్రాంతాల్లో జీవించే యువతకు, వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి అనుకునే వారికి ఈ ఆన్‌లైన్ కోర్సులు కీలకంగా నిలుస్తాయన్నారు. నాణ్యమైన పాఠ్యాంశాలు, వ్యవహారిక శిక్షణా మాడ్యూల్స్ ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగేలా రూపొందించాలని సూచించారు. టి-సాట్ సీఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ....ఆన్‌లైన్ శిక్షణ ద్వారా నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవడం ప్రధాన లక్ష్యంగాటీ-శాట్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక పరిమితులు కారణంగా అవకాశాలనుండి దూరమైన వర్గాలకు ప్రయోజనం కలిగేలా ప్లాట్‌ఫారమ్ రూపకల్పన చేసిన టి-సాట్ , విశ్వవిద్యాలయాలతో అనుసంధానం ద్వారా మరింత విస్తరించనున్నట్లు ఆయన తెలిపారు.గతంలో మేనేజ్మెంట్ విభాగం అందించిన టూరిజం ఆన్లైన్ తరగతులను మరింత విస్తరిస్తూ, ఈ ఒప్పందం ద్వారా ఎంజియు మరిన్ని ఆన్లైన్ తరగతులకు అదనంగా సర్టిఫికెట్ కోర్సులను సైతం అందించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ సాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాధిక్, జనరల్ మేనేజర్ లింగారెడ్డి, మహాత్మగాంధీ యూనివర్సిటీ మేనేజ్మెంట్ డీన్ ఆచార్య అలవాల రవి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, డా. సభినా హరాల్డ్, డా. మిరియాల రమేష్, డా. వెంకట రమణారెడ్డి, డా. లక్ష్మీప్రభ, ఆచార్య శ్రీ లక్ష్మి, డా. శ్వేత, డా. అనురాధ, డా. జక్క సురేష్ రెడ్డి, డా. కట్ట కిరణ్ మై, డా. జ్యోతి , రమేష్ నాయక్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మిర్యాలగూడ, జూన్ 18 (విజన్ ఆంధ్ర):



మిర్యాలగూడ పట్ట ణ్ణంలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలని గురువారం బీసీ, ఎస్సీ ,ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో విచ్చలవిడిగా విద్యా వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు వారిపై చర్యలుతీసుకోకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారన్నారు. అడ్మిషన్ల , స్కూల్ ఫీజు, పుస్తకాలు, పేరిట వేలకు వేల రూపాయలు వసూళ్లు చేస్తున్న కూడా ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు ఎందుకు కట్టడి చేయడం లేదో అర్థం కాని పరిస్థితి ఉంది అన్నారు.ప్రభుత్వం పేదల పక్షాన ఆలోచన చేసి ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తే ఎంతోమంది నిరుపేదలు మధ్యతరగతి ప్రజలు పిల్లలు ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు స్పందించట్లేదన్నారు. మిర్యాలగూడలో అత్యధికంగావిద్యాసంస్థలు ఏర్పాటు చేసుకొని వారి ఇష్టానుసారంగా ఫీజులు నిర్వహించుకొని విద్యా వ్యాపారమే లక్ష్యంగాయాజమాన్యాలు డబ్బులు వసూళ్లు చేస్తుంటే కట్టడి చేయాల్సినటువంటి ప్రజాప్రతినిధులు ,విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు.పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఉండాలి కానీ పేదవానికి విద్య దక్కకుండా చేస్తున్న ఈ ప్రైవేటు యాజమాన్యాలకు మద్దతుగా ఉండకూడదని ఆయన అన్నారు.మిర్యాలగూడలో ఫీజులు కట్టడి చేయకుంటే మాత్రం విద్యాశాఖ అధికారుల కార్యాలయాలు ప్రజాప్రతినిధుల కార్యాలయాలు ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావురి రవీందర్ నాయక్, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ సిద్ధం రాజు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సైదా నాయక్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు పట్టేటి రమేష్ పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన నాయకుడు మేకల వెంకటేశ్వర్లు

గరిడేపల్లి జూన్ 18 (విజన్ ఆంధ్ర)



తెలంగాణ మరియదశ పోరాట నాయకులు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి భారతీయ జనతా పార్టీకి తీరని నష్టమని మాజీ శాసనసభ్యులు, భాజాపా కేంద్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంకితభావం, కృషి పట్టుదలతో ముందుకు సాగే తత్వం మేకల సొంతమన్నారు. పార్టీ ఎదు గుదలకు నిరంతరం శ్రమించారని, గడ్డిపల్లిలో నిర్వహించే మాత జాతరలోపార్టీ ఫ్లెక్సీలతో సెంట్రల్ అట్రాక్షన్‌గా నిలిచేవారున్నారు. మంచి క్రమశిక్షణ గల నాయకున్ని చిన్న వయసులోనే అకాల మరణం సంభవించడం భారతీయ జనతా పార్టీకి మనోవేదన లాంటిదన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వజరీ కమిటీ మాజీ బోర్డు మెంబర్లు సంధ్యాల సైదులు, పోకల వెంకటేశ్వర్లు, గరిడేపల్లి, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి మధు, జిల్లా కార్యదర్శి తాళ్ల నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పోకల రాములు, కొణతం సత్యనారాయణ రెడ్డి, అన్నారం సర్పంచ్ సుందరి రామారావు, రామినేని కృష్ణయ్య, రామినేని బిక్షమయ్య, కొప్పులరాంరెడ్డి, చిత్తలూరి సోమయ్య,ఎడవెల్లిబాటసారి తదితరులున్నారు.

## రంగులద్దుకున్న ప్రభుత్వ పాఠశాల

**మునుగోడు, జూన్ 18 (విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కలర్స్ లేక ఇటీవల ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి తిరిగి స్కూల్ పున ప్రారంభం నాటికీ పాఠశాలకు కలర్స్ వేయించినందుకు మండల కేంద్రానికి చెందిన పూర్వ విద్యార్థి కంచర్ల సందీప్ కృతజ్ఞతలు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు చదువుకునే పాఠశాలకు కలర్స్ వేయించడం వల్ల పాఠశాల సుందరంగా ముస్తాబయిందని హర్షం వ్యక్తం చేశారు, చాల సంతోషంగా ఉంది అన్నారు, నియోజకవర్గం కేంద్రం లో ఉన్న ఈ స్కూల్ ను తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు గౌరవ ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ తీసుకోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరడమైనది, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పట్టణ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## బూత్ స్థాయి అధికారులకు ఎస్ఐఆర్‌పై శిక్షణ

**చింతపల్లి, జూన్ 18 విజన్ ఆంధ్ర :**




ఎన్నికల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం విజయవంతంగా అమలు చేసేందుకు చింతపల్లి మండలంలోని బూత్ స్థాయి అధికారులకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ రాజస్వ మండలాధికారి పి. పద్మప్రియ హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటరు జాబితాల సవరణ, నిబంధనల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. చింతపల్లి తహశీల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఎ.ఎల్.ఎం.టి.లు పి. గోవర్ధన్ రావు, వి. రమేశ్ బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించిన విధివిధానాలను వివరించారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, క్షేత్రస్థాయి పరిశీలన వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల ఎన్నికల సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి అండగా పంచాయతీ కార్యదర్శులు

**చింతపల్లి, జూన్ 18 (విజన్ ఆంధ్ర):**



చింతపల్లి మండల పంచాయతీ కార్యదర్శి ఎం. మల్లేపల్లి రాజు గారి కో-బ్రదర్ బి. శ్రీకాంత్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి చింతపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు ఆర్థిక సహాయం అందజేశారు. బి. శ్రీకాంత్ దశదిన కర్మ సందర్భంగా చింతపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు, జిల్లా పంచాయతీ కార్యదర్శుల గౌరవ అధ్యక్షుడు మురళీమోహన్ ఆధ్వర్యంలో రూ.22 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చింతపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లకు మురళీమోహన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సహోద్యోగి కుటుంబానికి అందరూ కలిసికట్టుగా చేయూతనివ్వడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## ఆర్థిక సహకారం అందజేసిన అర్చకులు,శ్వాస్ సభ్యులు..

**సూర్యాపేట, జూన్ 18 (విజన్ ఆంధ్ర):**



సూర్యాపేట పట్టణానికి చెందిన కాటూరి వెంకటాచార్యులు గత కొంతకాలంగా పార్కిన్సన్ అనే వ్యాధితో బాధపడుతూ తీవ్ర అనారోగ్యంతో మంచం మీదనే ఉండడం చేత వారిని పట్టణంలోని పలు ఆలయాల అర్చకులు గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ముప్పై ఒకవేయి ఐదు వందల రూపాయలు మరియు 50 కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు.మరికొంత ఆర్థిక సహకారం అందించుటకు ప్రయత్నం చేస్తామని వేణుగోపాలాచార్యులు తెలిపారు. అర్చకులు, శ్వాస్ సభ్యులు మురళీధరాచార్యులు, దరూరి రామానుజాచార్యులు, శ్రీధరాచార్యులు, శ్రీనాథ్ ఆచార్యులు సంకర్షణాచార్యులు, చింతాడ రామానుజాచార్యులు, దరూరి శ్రీకాంత్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.ఎవరైనా దాతలు ఆర్థిక సహకారం చేయదలుచుకున్న వారు తమను సంప్రదించాలని వారు కోరారు. లేదా వారి కుటుంబ సభ్యులకు అందజేయవచ్చని తెలిపారు. ఆర్థిక సహకారం అందించిన అర్చక బృందానికి వేణుగోపాలాచార్యులు ధన్యవాదములు తెలిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం కలిసి ఆదుకుంటామని తెలిపారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**గట్టుప్పల్, జూన్ 18 (విజన్ ఆంధ్ర )**



మహబూబ్‌నగర్‌లో ఈ నెల 20 నుంచి 22 వరకు జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం గట్టుప్పల్ మండల కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి మహాసభల వాల్ పోస్టర్ తో పాటు కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో ప్రైవేటు సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, మరోవైపు ప్రైవేటు విద్యా, వైద్య సంస్థలు ప్రజలపై అధిక ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా కర్నాటి సుధాకర్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కర్నాటి సుధాకర్‌తో పాటు పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మ మాట -అంగన్వాడి బడిబాట ర్యాలీ

**నార్కట్ పల్లి, జూన్ 19(విజన్ ఆంధ్ర ):**



పట్టణంలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీలో పిల్లలను చేర్పించి బలిష్టమైన ఆహారము తీసుకునేలా తల్లులు చర్యలు చేపట్టాలని సూచిస్తూ అంగన్వాడీలో చేర్పించాలని అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ జి ఓ అరుణశ్రీ,అంగన్వాడి టీచర్లు, తల్లిదండ్రులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## దాడికి యత్నించిన ఇద్దరు అరెస్ట్, రిమాండ్ తరలింపు

**నార్కట్ పల్లి, జూన్ 18(విజన్ ఆంధ్ర )**

ఈ నెల 12 న గోపాలాయిపల్లి గ్రామానికి చెందిన గుత్తా రవీందర్ రెడ్డి అనే వ్యక్తి ఇంటి పై దాడి చేసిన వారిని ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు నార్కట్ పల్లి ఎస్ ఐ పి విష్ణు మూర్తి తెలిపారు. వివరాలు ఇలా.... మండలంలోని గొప్లైపల్లి గ్రామానికి చెందిన గుత్తా రవీందర్ రెడ్డి అనే వ్యక్తి పై పాత కక్ష్యలు మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన దేశగాని మచ్చగిరి గొడవపడి బూతులు తిట్టి చేతులతో కొట్టడంతో పాటు, అదే రోజు సాయంత్రం రవీందర్ రెడ్డి భార్య తో ఇంట్లో ఉన్న సమయంలో మచ్చగిరి,దేశగాని శ్రీధర్ లు వారి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి బూతలు తిట్టి, చేతులతో దాడి చేసి, ఇంటి పైకప్పుపై రాళ్లు, ఇటుక ముక్కలు విసిరి, వారిని చంపుతామని బెదిరించడంతో,ఈ మేరకు రవీందర్ రెడ్డి భార్య గుత్తా కవిత వారివురి పై నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసినట్లు నార్కట్పల్లి ఎస్.ఐ. శ్రీ పి. విష్ణుమూర్తి తెలిపారు. ఈ కేసు లో దర్యాప్తు చేపట్టి, నిందితులైన దేశగాని మచ్చగిరి, దేశగాని శ్రీధర్‌లను గురువారం అరెస్టు చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరచగా రిమాండ్‌కు పంపినట్లు ఎస్ ఐ తెలిపారు.

## శ్రీ బసవలింగేశ్వర స్వామి కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి

**భూధాన్ పోచంపల్లి, మే 18 విజన్ ఆంధ్ర :**

భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని బసవలింగేశ్వర స్వామి కాలనీలో సమస్యలు పరిష్కరించాలని గురువారం మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డికి కాలనీవాసులు కొమ్ములక్షణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక వసతులైన మంచినీటి సరఫరా విద్యుత్ సౌకర్యం డ్రైనేజీ సిసి రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని అనేక సంవత్సరాలుగా అధికారులకు వినతి పత్రాలు అందించిన పట్టించుకోవడంలేదని మున్సిపల్ కమిషనర్ చైర్మన్ తడక వెంకటేశం చొరవతో కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరారు బస్వాలింగేశ్వర స్వామి కాలనీ గౌరవ ఆధ్యక్షులు కర్నాటి పురుషోత్తం గౌరవ సలహాదారులు లక్ష్మీనారాయణ జనరల్ సెక్రెటరీ వేముల ఎలేందర్ సహాయకార్యదర్శి గుండు సత్యనారాయణ డైరెక్టర్లు వెంకటేశం నరేందర్ స్వామి మరియు కాలనీవాసుల ఉన్నారు.

## చెర్వుగట్టు అన్నదానం పై భక్తుల హర్షం

**నార్కట్ పల్లి,జూన్ 18 (విజన్ ఆంధ్ర ):**



జిల్లాలో ప్రముఖ క్షేత్రం నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమం పై ఉన్నత అధికారులు పరిశీలించారు. గురువారం చెర్వుగట్టు దేవస్థానం పై నిర్వహిస్తున్న అన్న దాన సత్రంలో విధులలో భాగంగా అసిస్టెంట్ కమీషనర్ భాస్కర్, ఈఓ ఎస్. మోహన్ బాబు, ఆలయ పాలకవర్గం సభ్యులతో కలిసి సత్రాన్ని, రికార్డు లను పరిశీలించారు. భక్తులతో మాట్లాడి అన్నదానం పై అభిప్రాయాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు . వారి నుండి అన్నదానం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు పాలకవర్గ చైర్మన్ వారాల రమేష్, ధర్మకర్తలు ప్రజ్ఞాపూర్, సత్యనారాయణ, సంపత్, మల్లేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

**మునగాల, జూన్18 (విజన్ ఆంధ్ర):**



ఫీజ్ రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని సీఎం క్యాంప్ కార్యాలయ ముట్టడికి తరలి వెళుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను మునగాల పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించి,అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, నల్లపాటి నాగరాజు, జానీ, ఎల్ నాగబాబు, దేవలపల్లి అంజి, ఎస్కే సైదా, నారగాని వెంకన్న, రోడ్డుశ్రీను, జ్ఞాన సుందర్, నాగేశ్వరరావు, కోదాటి సైదులు, రాజేష్ తదితరులు ఉన్నారు.

## వైటిపిఎస్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉద్యోగుల నిరసన

మిర్యాలగూడ, జూన్ 18,( విజన్ ఆంధ్ర ):



వేల కోట్ల వ్యయంతో నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ లో యాష్, కోల్ ( ఏహెచ్ పీ, సీ హెచ్ పీ )హ్యాండ్లింగ్ ప్లాంట్ ల నిర్వహణను ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు చర్యలు చేపట్టడంపై వైటిపిఎస్ ఎంప్లాయిస్ జేఏసీ, అన్ని వర్గాల కార్మికులు గురువారం వై టీ పిఎస్ ప్లాంట్ లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై టీ పీఎస్ ఎంప్లాయిస్ జేఏసీ నేతలు మాట్లాడారు. ప్రభుత్వం ప్రైవేటీ కరణ అంశాన్ని వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్థానికయువతతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే వైటీ పి ఎస్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసే నిర్ణయం సరికాదన్నారు. రాష్ట్రానికి మిగులు విద్యుత్ అందించే దేశంలోనే నాల్గవ అతి పెద్ద ప్లాంటును ప్రభుత్వ ఆస్తి గానే ఉంచాలని ఉద్యోగ జేఏసీ, కార్మికకులు కోరారు. సేవ్ వైటీ పీ ఎస్,సేవ్ టీజీ జెన్ కో నినాదాలతో ప్రైవేటీకరణ ను రద్దు చేసే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని వైటీపీఎస్ ఎంప్లాయిస్ జేఏసీ తెలిపింది. ప్లాంట్ లో 7 రోజులు నిరసన వ్యక్తం చేసేందుకు వైటిపిఎస్ ఎంప్లాయిస్ జేఏసీ కార్యాచరణ ప్రకటించింది. టీ విరామ సమయంలో స్టేజ్ 2 సీఈ జంక్షన్ , స్టేజ్ 1 సీఈ జంక్షన్ నుంచి పైలాన్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల జేఏసీ నేతలు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల పంపిణీ

భూదాన్ పోచంపల్లి మే 18 విజన్ ఆంధ్ర




భూదాన్ పోచంపల్లి కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు 13 వార్డ్ కౌన్సిలర్ సురేపెల్లి రాధిక రమేష్ పాఠశాలకు 20 కుర్చీలు అందజేశారు కుర్చీలు సామాగ్రి అందించడం పట్ల వారికి వై.కృష్ణయ్య ప్రత్యేకంగా చంద్రమౌళి పేరెంట్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోచంపల్లి మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా బొమ్మగాని పరమేష్ గౌడ్

భూదాన్ పోచంపల్లి, మే 18 విజన్ ఆంధ్ర :



భూదాన్ పోచంపల్లి మండల ఉప సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులుగా బొమ్మగాని పరమేష్ గౌడ్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పరమేష్ టిఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తగా పనిచేశారు ప్రజల సమస్యల పట్ల స్పందించే వ్యక్తిగా మన్ననలు పొంది వంక మామిడి గ్రామ ఉప సర్పంచిగా ఎన్నికై మండల ఫోరం అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి కందాడి భూపాల్ రెడ్డిచిలువేరు బాల నరసింహబత్తుల శ్రీశైలం అభినందిం చారు బొమ్మగాని పరమేష్ తన వెనుక సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శించిన దూదిమెట్ల బాలరాజు

భూదాన్ పోచంపల్లి, మే 18 విజన్ ఆంధ్ర :



మండల పరిధిలోనిదంతూరి గ్రామానికి చెందిన జిల్లా యాదవ మహాసభ యువజన విభాగం ఉపాధ్యక్షులు మాకోలు శ్రీనివాస్ యాదవ్ తండ్రి మాకోలు మల్లయ్య అలియాస్ (పాల మల్లయ్య )ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని గురువారం మాజీ రాష్ట్ర గొర్రెల ,మేకల అభివృద్ధి కమిషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు ఉపసర్పంచ్ కంబాలపల్లి సత్తయ్య యాదవ్,మాజీ ఉపసర్పంచ్ కంబాలపల్లి వెంకటేష్ యాదవ్ మాకోలు లింగస్వామి యాదవ్ నరసింహ యాదవ్ ఎల్లేష్ యాదవ్ శేఖర్ యాదవ్ శివ యాదవ్ శ్రీశైలం యాదవ్ సిద్ధగోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు

బీబీనగర్, జూన్ 18 (విజన్ ఆంధ్ర)



బీబీనగర్ మండలం, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత ,రేవంతన్న ప్రభుత్వంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గోరుకంటి కవిత మరియు కొనిజి గొపాల్ చారి గార్ల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వార మంజూరయిన ఇంద్రమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి , పొట్టోల్ల శ్యామ్ గౌడ్ ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలరాజ్ గౌడ్,చిన్రావులపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సారాజి కిట్టు, మాజీ సర్పంచ్ బేజం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బక్కన దేవదాసు, అంబేపు బాలరాజువార్డ్ సభ్యులు గుడే వెంకటేష్,బెజం శివకుమార్, మొగిలిపాక ఉప్పలమ్మా, వాడకాల పండు, బక్కన నర్సింహా, వాడకాల భాను, అంబేత్తు భాను తదితరులు పాల్గొన్నారు

## యోగా డేని విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 18 విజన్ ఆంధ్ర



ఈనెల 21వ తేదీన జరిగే యోగా డేని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఔట్డోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 6 గంటలకు జరిగే యోగా డే పోస్టర్ను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ యోగా డేలో అధికారులతో పాటు యోగ క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని సామూహిక యోగా కార్యక్రమం లో పాల్గొన లని, యోగ డే ని పండుగ వాతావరణంల నిర్వహించాలని అన్నారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడ అధికారి అక్బర్ అలీ, ఆయుష్ డాక్టర్లు బుష్రా రుచిత, డిపిఎం కళ్యాణ్, యోగా గురువులు శ్యాంసుందర్, కరుణాకర్, రాపోలు వెంకటేశ్వర్లు, సింగం ప్రవీణ్ కుమార్, శివ, మంజునాథ్, జ్యోతి, బజరంగ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 21న నీట్ ప్రవేశ పరీక్ష జిల్లాలో ఏడు పరీక్ష కేంద్రాలు జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 18 విజన్ ఆంధ్ర



నీట్– 2026 అండర్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షను తిరిగి ఈనెల 21న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.నీట్ పరీక్ష నిర్వహణకు గాను జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నల్గొండ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎల్లారెడ్డి గూడ నార్కెట్ పల్లి మండలం, అలాగే నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ,సోషల్ సైన్స్ కళాశాల, సైన్స్ కళాశాల, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో మొత్తం 7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.నీట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా ఈనెల 21 న పైన పేర్కొన్న పరీక్ష కేంద్రాలలో 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ సి ఆర్ పి సి మరియు 2023 బిఎన్ఎస్ చట్టం– 163వ సెక్షన్లు అమలు చేయాలని నల్గొండ నార్కెట్ పల్లి తహసిల్దార్లను ఆదేశించారు .అంతేకాక పరీక్ష నిర్వహించే 21వ తేదీ పరీక్షలు నిర్వహించే సమయమైన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకు ఎలాంటి జిరాక్స్ కేంద్రాలు తెరిచి ఉండకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజలకు న్యాయమైన వైద్యం అందించాలి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 18 విజన్ ఆంధ్ర



నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో హెచ్ఓడీలతో సమీక్ష నిర్వహించారు. ప్రతి వైద్యుడు విధులకు సమయానికి హాజరుకావాలని , ప్రతి రోజు ఉదయం 10 గంటలలోపు వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలను తనకు నివేదిక రూపంలో పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను పరిశీలించిన కలెక్టర్, వివిధ విభాగాల హెచ్ఓడీలను ఆయా విభాగాల్లో చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య, అందుతున్న వైద్య సేవలు, ప్రత్యేక కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్ తదితర విభాగాల పనితీరును సమీక్షించారు.ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలపై ఆరా తీసిన కలెక్టర్, అవసరమైన పరికరాలను సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీహెచ్సీలు, సబ్సెంటర్లకు అవసరమైన నిధులు కేటాయించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రతి వైద్యుడు బాధ్యతతోపనిచేయాలని అన్నారు.సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ , ప్రభుత్వ డాక్టర్లు, డాక్టర్ నగేష్ , వివిధ విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు.